మల్యాల: పోలీస్ స్టేషన్ ఆవరణలో మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు

ధర్మపురి: పోలీస్ స్టేషన్ ఆవరణలో మాజీ సర్పంచులు

పెగడపల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో..

గొల్లపల్లి: మండల కేంద్రంలో..

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మాజీ సర్పంచుల డిమాండ్
- అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ధర్మపురి/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి రూరల్/గొల్లపల్లి/ మల్లాపూర్/ పెగడపల్లి/వెల్గటూర్/మల్యాల/ కొడిమ్యాల, డిసెంబర్ 9: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. కాగా, జిల్లాలోని మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ, తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కోరుట్ల మండలంలో సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెప్యాల నర్సయ్య, కోరెపు రవి, వనతడుపుల అంజయ్యను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇబ్రహీంపట్నం మండల మాజీ సర్పంచులు మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెట్‌పల్లి మండలంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచులు ఆకుల రాజిరెడ్డి, బద్ధం శేఖర్‌రెడ్డి, జగ్గసాగర్ మాజీ సర్పంచ్ సుగుణ భర్త రాజేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. గొల్లపల్లి మండలంలో సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నేరెళ్ల గంగా రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఎరవేణి రమేశ్, రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యాం, మల్లాపూర్ మండలంలో సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు భూక్యా గోవిందనాయక్, నర్సయ్య పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో మాజీ సర్పంచులు కోరుకంటి రాజేశ్వర్ రావు, ఉప్పలంచ లక్ష్మణ్, చిందం తిరుపతి, బాల్సాని శ్రీనివాస్‌గౌడ్, రాచకొండ ఆనందం, సాయిని రవీందర్, వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో కొమ్ము రాంబాబు, గంగుల నగేశ్, బాలసాని రవి, మల్యాల మండలంలో మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, కుమారస్వామి, బీఆర్ఎస్ శ్రేణులు శ్రీనివాస్, రవివర్మ, గడ్డం మల్లారెడ్డి, నగేశ్, కొడిమ్యాల మండలంలో మాజీ సర్పంచులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలో..

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి ఠాణాలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, మాజీ సర్పంచులు

కోరుట్ల రూరల్: మండల కేంద్రంలో..

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9: గోదూర్ 32/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఇబ్రహీంపట్నం, గోదూర్, డబ్బా, మేడిపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈలు ప్రశాంత్, సతీశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

మల్లాపూర్/పెగడపల్లి, డిసెంబర్ 9: తమ డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం నుంచి సమ్మె చేపడుతున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు రాజోజి ప్రతాప్‌చారి తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సిబ్బందికి సమ్మె నోటీసు అందజేశారు. ఇక్కడ సంఘం సభ్యులు విజయ్ ప్రసాద్, మహేశ్, దేవరాజ్, నరేశ్, రవి ఉన్నారు. పెగడపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఈవో సులోచనకు సమ్మె నోటీస్ అందజేశారు. ఇక్కడ సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాయకులు రాజమల్లు, మల్లేశం, మల్లేశ్, ప్రసాద్, ప్రదీప్, చంద్రమౌళి, సంతోష, శ్రీలీల, సుజాత, వసంత, అనురాధ తదితరులున్నారు.

సీపీఎస్ యూనియన్ మద్దతు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 9: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 10 నుంచి చేపట్టే నిరవధిక సమ్మెకు సీపీఎస్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదన్నారు. సమ్మె విజయవంతానికి సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్, జిల్లా కోశాధికారి గొల్లపల్లి మహేశ్‌గౌడ్, సతీశ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు వనిత, రాజ్‌కుమార్, శోభ, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు సత్కారం

మెట్‌పల్లి, డిసెంబర్ 9: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో చదివి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అరుణ్‌కుమార్, గణేశ్, రాజ్‌కిరణ్, రాహుల్‌ను సోమవారం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి, డిసెంబర్ 9: ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ కోరారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం అధికారులు ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేయగా, విచారించి పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఏవో శ్రీకాంత్, ఎంఈవో సులోచన, ఏపీఎం సమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, ఏపీవో అనిల్‌కుమార్ తదితరులున్నారు.

ఆటో డ్రైవర్ల శ్రమదానం

కోరుట్ల, డిసెంబర్ 9: పట్టణంలో సోమవారం ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ఆటో డ్రైవర్లు శ్రమదానం చేశారు. కొత్త బస్టాండ్ సమీపంలోని పబ్లిక్ టాయ్‌లెట్ల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఏఈ మహేశ్, ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్

సారంగాపూర్, డిసెంబర్ 9: ప్రఖ్యాత శాస్త్రవేత్త హేబర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు 16 మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలుగు మాధ్యమంలో సారంగాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి అల్లెపు రాజవర్ధన్ (ప్రథమ), కోనాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి గుడ్ల రాజు (ద్వితీయ), ఆంగ్ల మాధ్యమంలో కస్తూర్బా ఆశ్రమ పాఠశాల విద్యార్థి గుర్నాథం వైష్ణవి (ప్రథమ), దుంపేట సాహితీ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరబత్తిని రాజగోపాల్, మండల విద్యాధికారి కిశోర్, కన్వీనర్లు నాగరాజు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జ్యోతి, మమత, ప్రియదర్శిని పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 9: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయిలో బయోలజీలో ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాల్గొనగా, విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా కేంద్రంలో ఈనెల 18న జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని మండల కన్వీనర్ కృష్ణ తెలిపారు. ఇక్కడ ఎంఈవో నరేశం, బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మూర్తి, ప్రభాకర్, రమేశ్, శాంతకుమారి, గంగామోహన్ తదితరులున్నారు.

కొడిమ్యాల, డిసెంబర్ 9: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జీవశాస్త్ర టాలెంట్ టెస్టు నిర్వహించారు. కోనాపూర్ పాఠశాల విద్యార్థి రమ్యశ్రీ ప్రథమ, తిర్మలాపూర్ పాఠశాల విద్యార్థి అభినయ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు మండల విద్యాధికారి శ్రీనివాస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కథలాపూర్/సారంగాపూర్/జగిత్యాల రూరల్, డిసెంబర్ 9: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. సమ్మె కాలం నాటి వేతనం చెల్లించాలని, నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన వారిని రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సర్వేలో వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీవో శశిధర్‌కు కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. అలాగే, జగిత్యాల రూరల్ మండల ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబుకు పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు.

ప్రజలకు సత్వర సేవలందించాలి

రాయికల్ డిసెంబర్ 9: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు సత్వర సేవలందించాలని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పోలీసులకు సూచించారు. రాయికల్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు, సిబ్బంది పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ సుధీర్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ సిస్టం

జగిత్యాల, డిసెంబర్ 9: జిల్లాలోని పంచాయతీ ట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశానుసారం జీపీఎస్ సిస్టం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు సోమవారం ఆమె అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలిసి జీపీఎస్ ట్రాకింగ్ సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, జిల్లాలో పారిశుధ్యం, శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్, డీఆర్డీవో రఘువరన్, అధికారులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని ఫిర్యాదు

కొడిమ్యాల, డిసెంబర్ 9: నల్లగొండ గ్రామంలో సర్వే నంబర్ 239 బై 1లో ఎకరం 7 గుంటల భూమి కోర్టు పరిధిలో ఉందని, సాగు చేసే విషయంలో తనకు రక్షణ కల్పించాలని సోమవారం పోలీస్ స్టేషన్‌లో గ్రామానికి చెందిన సావనపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. సావనపల్లి శ్రీనివాస్‌కు సర్వే నంబర్ 239 బై 1లో తన తండ్రి వారసత్వంగా ఎకరం 7 గుంటల భూమి వచ్చింది. ఇటీవల కొందరు అది ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులో కేసు వేసినట్లు చెప్పారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం తాను సాగు చేసుకుంటుండగా రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వ భూమి అని ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం రక్షణ కల్పించాలని కోరారు. కోర్టు ఉత్తర్వు కాపీ పోలీస్ స్టేషన్‌లో అందజేసినట్లు చెప్పారు.

20న వేలం పాట

కొడిమ్యాల, డిసెంబర్ 9: నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 20న వేలం పాట నిర్వహించనునట్లు ఆలయ ఈవో ఉడుతల వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరిలో నిర్వహించే జాతర ఉత్సవాల్లో 7 రోజుల పాటు పట్టేనామాలు, కోరమీసాలు అమ్ముకునే హక్కు కోసం రూ లక్ష డీడీ, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు కోసం రూ. 3 లక్షల డీడీ, సంవత్సరం పాటు వాహనాల పార్కింగ్ నిర్వహించుకోవడానికి రూ. 3 లక్షల డీడీ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు. ఈనెల 18 నుంచి ఆలయంలో టెండర్ ఫారాలు విక్రయించనున్నట్లు తెలిపారు. అలాగే, ఈనెల 20న మధ్యాహ్నం హుండీ లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

పిల్లల చదువుపై దృష్టిపెట్టాలి

కొడిమ్యాల, డిసెంబర్ 9: తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టిపెట్టాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, డిసెంబర్ 9: తెలంగాణ ప్రభుత్వం నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించి, సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని జిల్లా కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రభుత్వానికి తమ గళం వినిపించేందుకు ఈనెల 12, 13వ తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'హలో కళాకారుల చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమ సామాజిక గాయకుడు నేర్నాల కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శంకర్, ఉద్యమకారులు, తెలంగాణ దగాపడ్డ ఉద్యమ కళాకారుల సంఘం సభ్యులు గంగాధర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

కోరుట్ల, డిసెంబర్ 9: పట్టణానికి చెందిన రక్తదాన సంధానకర్త కటుకం గణేశ్‌కు ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థ ఉత్తమ పురస్కారం అందజేసింది. ఈసందర్భంగా గణేశ్‌ను మిత్రబృందం శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఇక్కడ మిత్రులు రాంగోపాల్, రమేశ్, ఆది మల్లయ్య, గణేశ్, చంద్రమోహన్, సతీశ్ తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 9: జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి పెద్ది గౌతమ్ రాజ్ తయారు చేసిన ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. కాగా, గౌతమ్ రాజ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దరావత్ చంద్రకళ, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ ఆనందరావు, ఉపాధ్యాయులు విద్యాదేవి, సూర్యప్రకాశ్, పద్మ, శ్రీనివాస్, అరుణ, సురేందర్, మల్లికార్జున్, సురేందర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9: కోమటికొండాపూర్ ప్రభుత్వ పాఠశాల 6వ తరగతి విద్యార్థి తెడ్డు నషిత రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. నషితను ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు జ్యోస్న, సుధారాణి, విశాల్, నర్మద, రాణి అభినందించారు.

ఘనంగా మల్లన్న నాగవెల్లి

గొల్లపల్లి, డిసెంబర్ 9: మండలంలోని మల్లన్నపేట దొంగ మల్లన్న స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి నాగ వెల్లి ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఈవో విక్రమ్, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు అవగాహన

జగిత్యాల రూరల్, డిసెంబర్ 9: హన్మాజీపేట గ్రామంలో సోమవారం మహిళా సాధికారత ఆధ్వర్యంలో బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీవో ధన లక్ష్మి, వీవోఏ చంద్రకళ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా శివరామకృష్ణ

కోరుట్ల, డిసెంబర్ 9: పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాలెపు శివరామకృష్ణ ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన ఎస్టీయూ వార్షిక కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 9: జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర సేవ ప్రముఖ్ కోమల రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. కుట్టు మిషన్ కేంద్రాలు ఉచిత కంప్యూటర్, మహిళలకు బ్యూటీషియన్ శిక్షణను అందిస్తున్నామన్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్, జిల్లా పట్టణ సేవ ప్రముఖ్ రాజేంద్రప్రసాద్, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్‌కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహ కోశాధికారి అనుగుర్తి శ్రీధర్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తున్నాం

జగిత్యాల, డిసెంబర్ 9: పెద్దపల్లిలో ఉపాధ్యాయుడిపై విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన వ్యాయామ ఉపాధ్యాయుడిగా, ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఆ ఉపాధ్యాయుడు, విద్యార్థి తప్పు చేశాడని మందలిస్తే అతడిపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.

ముగిసిన సీపీఎం జిల్లా మహాసభ

జగిత్యాల, డిసెంబర్ 9: కోరుట్ల పట్టణంలోని సినారె కళాభవన్‌లో సోమవారం నిర్వహించిన సీపీఎం జిల్లా 3వ మహాసభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ, మహాసభలో చేసిన తీర్మానాల అమలుకు రాబోయే రోజుల్లో జిల్లాలో పోరాటాలు చేస్తామన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లల బాలకృష్ణ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా కార్యదర్శిగా పుప్పాల శ్రీకాంత్, సభ్యులుగా తిరుపతి నాయక్, ఇందూరి సులోచన, ఎంఏ దరి, నాయిని శారద, కోమటి చంద్రశేఖర్, గర్వందుల రమేశ్, మల్యాల సురేశ్, బచ్చల వినోద్, మహిపాల్ నాయక్, పలువురు కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

దివ్యాంగుల దినోత్సవం

జగిత్యాల టౌన్/వెల్గటూర్, డిసెంబర్ 9: జగిత్యాలలోని పురాతన ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు మండల విద్యాధికారి వాసం భీమయ్య పేర్కొన్నారు. దివ్యాంగుల పిల్లలకు పరుగు పందెం, మ్యూజికల్ చైర్, బాల్‌త్రో, రింగ్‌త్రో ఆటలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఆర్ రాజేందర్, ఎం రాజాబాబు పాల్గొన్నారు. వెల్గటూర్ మండలంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బోనగిరి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు నందయ్య, మల్లయ్య, అధికారులు సైర్యరావు, అనిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలకు కార్యాచరణ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 9: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాల సాధనకు 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ నాగభూషణం తెలిపారు. కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలకు సక్రమంగా రాని విద్యార్థులు ఇప్పటి నుంచి వచ్చినా అందరూ ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మానసిక సమస్యలున్న విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడానికి కౌన్సెలర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. కళాశాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల నిర్వహణపై దిశా నిర్దేశం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 9: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో చీఫ్ మినిస్టర్ కప్ 2024 క్రీడలపై కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎంబీ రావు, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మధులత, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మీరామ్‌నాయక్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏలేటి ముత్యంరెడ్డి, డాక్టర్ కోరుకంటి రవికుమార